# ఇండియన్ పాలిటీ

## ప్రాథమిక విధులు

ప్రాథమిక విధులు రాజ్యం, సమాజం, ఇతర వ్యక్తుల పట్ల వ్యక్తికి ఉండే బాధ్యతలను తెలియజేస్తాయి. రాజ్యాంగంలోని IV-A భాగంలో 51-A నిబంధనలో వీటిని చేర్చారు. సర్దార్ స్వరణ్ సింగ్ కమిటీ సిఫారసుల ఆధారంగా 42 వ రాజ్యాంగ సవరణ చట్టం (1976) ద్వారా రాజ్యాంగంలో 10 ప్రాథమిక విధులను చేర్చారు. 86 వ రాజ్యాంగ సవరణ చట్టం, 2002 ద్వారా మరో ప్రాథమిక విధిని చేర్చడంతో, వీటి సంఖ్య 11 కు చేరింది. జస్టిస్ జె.ఎస్. వర్మ కమిటీ (1998) సిఫారసుల మేరకు 'జనవరి 3' ను ప్రాథమిక విధుల దినోత్సవంగా నిర్వహిస్తున్నారు.

**51 - (A) (a):** రాజ్యాంగం పట్ల విధేయత కలిగి ఉండాలి. రాజ్యాంగ సంస్థలను, జాతీయ పతాకం, జాతీయ గీతాన్ని గౌరవించాలి.

**(b):** స్వాతంత్ర్యోద్యమాన్ని ఉత్తేజపరచిన ఉన్నత ఆదర్శాలను గౌరవించాలి, అనుసరించాలి.

**(c):** దేశ సార్వభౌమత్వాన్ని, సమైక్యత, సమగ్రతలను గౌరవించాలి, కాపాడాలి.

**(d):** దేశ రక్షణకు, జాతీయ సేవకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి.

**(e):** భారత ప్రజల మధ్య సోదరభావాన్ని, సామరస్యాన్ని పెంపొందించాలి. మతం, భాష, ప్రాంతీయ, వర్గ విభేదాలకు అతీతంగా ఉండాలి. మహిళల గౌరవానికి భంగం కలిగించే ఆచారాలను విడనాడాలి.

**(f):** మన వారసత్వ సమష్టి సంస్కృతి (భిన్నత్వంలో ఏకత్వం) గొప్పతనాన్ని గౌరవించాలి, కాపాడాలి.

**(g):** అడవులు, సరస్సులు, నదులు, వన్యప్రాణులను కాపాడాలి, ఇతర జీవుల పట్ల దయ ఉండాలి.

**(h):** శాస్త్రీయ, మానవతా దృక్పదం, పరిశీలనా దృక్పదం, సంస్కరణ దృక్పదాల పట్ల సానుకూలతను పెంపొందించుకోవాలి.

**(i):** ప్రభుత్వ ఆస్తికి కాపాడాలి, హింసను విడనాడాలి.

**(j):** అన్ని రంగాలలో వ్యక్తిగత, సమష్టి కార్యకలాపాల ద్వారా దేశ ఔన్నత్యాన్ని పెంపొందించడానికి కృషి చేయాలి.

**(k):** 6 - 14 సంవత్సరాల మధ్య వయసున్న పిల్లల విద్యార్జనకు తగిన అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, సంరక్షకులకు ఉంటుంది.

★ అయితే ప్రాథమిక విధులు న్యాయ అర్హమైనవి కావు. అందువల్ల వీటి అమలుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు చేయాల్సి ఉంటుంది.

★ క్లుప్తంగా చెప్పాలంటే... ఆదేశ సూత్రాలు ప్రభుత్వాలకు నిర్దేశించిన బాధ్యతలు, ప్రాథమిక విధులు ప్రజలకు నిర్దేశించిన బాధ్యతలు.

## మాదిరి ప్రశ్నలు

**1.** ఉమ్మడి పౌరస్మృతిని ఆదేశ సూత్రాలలో చేర్చడంలో రాజ్యాంగ నిర్మాతల ఆశయం ఏమిటి?

ఎ) జాతీయ సమైక్యత, సమగ్రత　　బి) దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందడం

సి) మతపరమైన అభివృద్ధి　　డి) అల్ప సంఖ్యాక వర్గాల అభివృద్ధి

**2.** మాతా, శిశు సంరక్షణ రాజ్య కర్తవ్యం అని తెలిపే నిబంధన ఏది?

ఎ) నిబంధన 44　　బి) నిబంధన 42　　సి) నిబంధన 43　　డి) నిబంధన 45

**3.** నిబంధన 39 (d) కిందివాటిలో ఏ విషయాన్ని తెలియజేస్తుంది?

ఎ) సమాన పనికి అసమాన వేతనం

బి) శారీరక, మానసిక శ్రమకు సమాన వేతనం

సి) స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం

డి) ఎ, బి సరైనవి

**4.** ఆదేశ సూత్రాలు న్యాయార్హమైనవి కావు అని తెలిపే రాజ్యాంగ నిబంధన ఏది?

ఎ) నిబంధన 36 బి) నిబంధన 37 సి) నిబంధన 38 డి) నిబంధన 39

**5.** కిందివాటిలో రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చని నిబంధన ఏది?

ఎ) 38 (2) బి) 39 (f) సి) 39 (e) డి) 39 (A)

**6.** గ్రామ పంచాయతీలను స్వయంపాలనా సంస్థలుగా తీర్చిదిద్దాలని తెలిపే రాజ్యాంగ నిబంధన ఏది?

ఎ) నిబంధన 45 బి) నిబంధన 44 సి) నిబంధన 43 డి) నిబంధన 40

**7.** కిందివాటిలో ప్రాథమిక హక్కులపై ఆదేశ సూత్రాలకు ఆధిక్యం కల్పించిన రాజ్యాంగ సవరణ చట్టం ఏది?

ఎ) 40 వ రాజ్యాంగ సవరణ చట్టం బి) 44 వ రాజ్యాంగ సవరణ చట్టం

సి) 43 వ రాజ్యాంగ సవరణ చట్టం డి) 42 వ రాజ్యాంగ సవరణ చట్టం

**8.** కిందివాటిలో 43 వ రాజ్యాంగ నిబంధనలో లేని అంశం ఏది?

ఎ) కార్మికులకు కనీస వేతనం బి) కార్మికుల జీవన ప్రమాణాలు

సి) కార్మికుల కుటుంబాలకు ఉన్నత విద్య డి) తగిన విరామం

**9.** ఉమ్మడి పౌరస్మృతి అమల్లో ఉన్న ఏకైక రాష్ట్రం ఏది?

ఎ) గుజరాత్ బి) పంజాబ్ సి) తమిళనాడు డి) గోవా

**10.** మద్యపాన నిషేధాన్ని అమలు చేయడానికి చట్టాలు చేయాలని తెలిపే నిబంధన ఏది?

ఎ) నిబంధన 40 బి) నిబంధన 47 సి) నిబంధన 46 డి) నిబంధన 42

**11.** నిబంధన 49 ప్రకారం కింద పేర్కొన వాటిలో వేటిని సంరక్షించాలి?

ఎ) ప్రభుత్వ ఆస్తులు బి) చారిత్రక కట్టడాలు

సి) చారిత్రక స్థలాలు డి) బి, సి సరైనవి

**12.** అంతర్జాతీయ వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించడానికి ప్రయత్నించాలని తెలిపే నిబంధన ఏది?

ఎ) నిబంధన 51 (d) బి) నిబంధన 51 (c)

సి) నిబంధన 51 (b) డి) నిబంధన 51 (a)

**13.** ఆదేశ సూత్రాలను భారత ప్రభుత్వ చట్టం - 1935 లోని "ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్స్"తో పోల్చిన రాజ్యాంగవేత్త ఎవరు?

ఎ) ఎం.సి. చాగ్లా బి) కె.టి. షా

సి) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ డి) ఎం.సి. సెతల్వాడ్

**14.** ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగ నిబంధన 45 ని సవరించారు?

ఎ) 86 వ రాజ్యాంగ సవరణ చట్టం బి) 42 వ రాజ్యాంగ సవరణ చట్టం

సి) 87 వ రాజ్యాంగ సవరణ చట్టం డి) 89 వ రాజ్యాంగ సవరణ చట్టం

**15.** కిందివాటిలో ఆదేశ సూత్రాలలో లేని అంశం ఏది?

ఎ) ఉమ్మడి పౌరస్మృతి బి) స్త్రీ, పురుషులకు జీవనోపాధి

సి) లౌకిక విధానం డి) సంపద వికేంద్రీకరణ

**16.** ప్రాథమిక విధుల దినోత్సవం ఏ రోజు నిర్వహిస్తున్నారు?

ఎ) ఫిబ్రవరి 3 బి) జనవరి 3 సి) ఏప్రిల్ 14 డి) నవంబర్ 26

**17.** రాజ్యాంగంలోని 51 (A) a నిబంధనలో లేని అంశం ఏది?

ఎ) రాజ్యాంగాన్ని గౌరవించాలి
బి) జాతీయ గీతాన్ని గౌరవించాలి
సి) జాతీయ పతాకాన్ని గౌరవించాలి
డి) తల్లిదండ్రులను గౌరవించాలి

**18.** ప్రాథమిక విధులపై 1998 లో నియమించిన కమిటీ ఏది?

ఎ) జస్టిస్ జె.ఎస్. వర్మ కమిటీ
బి) జస్టిస్ పి.ఎన్. భగవతి కమిటీ
సి) జస్టిస్ ఎం.ఎన్. వెంకటాచలయ్య కమిటీ
డి) సర్దార్ స్వరణ్ సింగ్ కమిటీ

**19.** డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం తన మేధాశక్తితో గొప్ప శాస్త్రవేత్తగా ఎదిగి దేశ క్షిపణి కార్యకలాపాలకు ఎనలేని కృషి చేశారు. ఇది ఏ ప్రాథమిక విధిని సూచిస్తుంది?

ఎ) 51 - (A) k
బి) 51 - (A) j
సి) 51 - (A) i
డి) 51 - (A) g

**20.** ప్రాథమిక విధులను మొదటిసారిగా రాజ్యాంగంలో ఎప్పుడు చేర్చారు?

ఎ) 1946
బి) 1950
సి) 1976
డి) 2002

**జవాబులు**

1-ఎ; 2-బి; 3-సి; 4-బి; 5-సి; 6-డి; 7-డి; 8-సి; 9-డి; 10-బి; 11-డి; 12-ఎ; 13-సి; 14-ఎ; 15-సి; 16-బి; 17-డి; 18-ఎ; 19-బి; 20-సి.

రచయిత: డాక్టర్ ఎం. భాస్కర రాజు

www.eenadupratibha.net

www.eenadupratibha.net